ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉదయం న్యూఢిల్లీ యశోభూమిలో మూడు రోజుల సెమీకాన్ ఇండియా 2026 సమావేశాలను ప్రారంభిస్తారు.

2. ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా వేడుకలు నిర్వహిస్తుంది . ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరవుతారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఈరోజు నుంచీ నెల రోజుల పాటు దేశ వ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

4. పాకిస్తాన్, చైనా సరిహద్దు సంయుక్త కమిషన్ PCBJC ను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్లు భారత్ ప్రకటించింది.

5. ఢిల్లీ, అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఈరోజు మూడవ, తుది టీ20 క్రికెట్ మ్యాచ్ లో భారత్, ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది.

**PM-SEMICON INDIA**

ప్రధానమంత్రి నరేంద్రమో దీ ఈరోజు ఉదయం న్యూఢిల్లీ యశోభూమిలో సెమీకాన్ ఇండియా 2026 సమావేశాలను ప్రారంభిస్తారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. సిలికాన్

టు సిస్టమ్స్ - బిల్డింగ్ ది ఎకో సిస్టం అనే ఇతివృత్తంతో మూడు రోజులు పాటు జరిగే ఈ సమావేశాల్లో సెమీకండక్టర్ , ఎలెక్ట్రానిక్స్ రంగాలకు చెందిన భారతీయ , అంతర్జాతీయ కంపెనీలు, విధానకర్తలు, మదుపర్లు, పరిశోధకులు , అంకుర పరిశ్రమలు , విద్యాసంస్థలు, విద్యార్థులు పాల్గొంటారు. కొత్తగా ఆవిర్భవిస్తున్న సాంకేతికతల్లో నాయకత్వ పాత్ర పోషించేందుకు భారత్ సంసిద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి అన్నారు. సెమీకండక్టర్ రంగం ముందంజ వేస్తూ ఎన్నో అవకాశాలను కల్పిస్తోందన్నారు. తాజా సాంకేతికతలకు , పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన విధానాలు రూపొందించవలసిన అవసరం ఉందని మోదీ అన్నారు. ఈ రంగ అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని , దీన్ని మరింత బలోపేతం చేసేందుకు తగిన సూచనలు చేయాలని పరిశ్రమ నేతలకు మోదీ పిలుపునిచ్చారు. ప్రభుత్వ చర్యలు ఈ రంగ అభివృద్ధికి దోహదపడగలవన్న కంపెనీల CEO లు భారత్ ఈ రంగంలో సత్తా చాటగలదని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**NSD**

**TELANGANA LIBERATION DAY CELEBRATIONS**

1948 సెప్టెంబర్ 17 హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక రోజు. ఈ ఘట్టాన్ని స్మరించుకుంటూ, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ఏటా సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తోంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా ఈరోజు వేడుకలు జరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం 2022లో హైదరాబాద్ విమోచన దినోత్సవం పేరుతో అధికారిక కార్యక్రమాలను ప్రారంభించింది. అదే ఏడాది సెప్టెంబర్ 17న జరిగిన తొలి కార్యక్రమానికి అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025లో జరిగిన వేడుకల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. ఈ యేడాది కూడా ఉత్సవాలకు పరేడ్ గ్రౌండ్స్ సిద్ధమైంది. నేడు జరిగే ప్రధాన కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య

అతిథిగా హాజరవుతున్నారు. అలాగే మంత్రులు జి.కిషన్ రెడ్డి, గజేంద్ర సింగ్ షెకావత్ , బండి సంజయ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారు.

**NSD**

**BJP - SEVA SANKALP**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఈరోజు నుంచీ నెల రోజులు పాటు దేశ వ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రభుత్వ నాయకుడిగా మోదీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో బీజేపీ ఈ ఏడాది అక్టోబర్ 7న భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనుంది. ఇక మోదీ సొంత ఊరైన వడునగర్ లో సేవా సంకల్ప్ కార్యక్రమ ప్రారంభంలో హోం మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పాల్గొని వడునగర్, వారణాశి, బైక్ ర్యాలీని ప్రారంభిస్తారు. ప్రజాసేవ పట్ల మోదీ నిబద్ధత , యువతను దేశ సేవ కార్యకలాపాల్లో పాల్గొనేందుకు ఇచ్చే ప్రోత్సాహాన్ని సేవా సంకల్ప్ అభియాన్ తెలియజేస్తుంది. మోదీ జన్మదినాన్ని బీజేపీ శ్రేణులు సేవా దివస్ గా పాటిస్తూ రక్తదాన శిబిరాలు , మొక్కలు నాటే కార్యక్రమాలు, పరిశుభ్రత, అంగన్వాడీ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తాయి.

NSD

**MORN. MEA PCBJC**

పాకిస్తాన్, చైనా సరిహద్దు సంయుక్త కమిషన్ PCBJC ను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అక్రమంగా తాను ఆక్రమించిన భూభాగాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే అధికారం పాక్ కు ఎంతమాత్రం లేదని స్పష్టం చేసింది. PCBJC సంబంధించి వెలువడుతున్న వార్తల గురించి తలెత్తిన ప్రశ్నలకు విదేశీ వ్యవహారాల కార్యదర్శి రణధీర్ జైస్వాల్ సమాధానమిస్తూ ... భారత్ వైఖరి సుస్పష్టమని చెప్పారు. జమ్ము కాశ్మీర్ , ల దాఖ్ భారత్ లో అభిన్న అంగాలని పునరుద్ఘాటిస్తూ పాకిస్తాన్ చైనా ల మధ్య సరిహద్దు అంటూ లేదన్నారు. 1963 చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందాన్ని భారత్ ఏనాడూ అంగీకరించలేదని ,

ఆ ఒప్పందానికి చట్టబద్ధత లేదని భారత్ చెప్తూ వచ్చిందని గుర్తు చేశారు. భారతీయ సార్వభౌమత్వానికి ఎదురయ్యే సవాళ్ళను ఎంత మాత్రం సహించబోమని తాను ఆక్రమించిన భూభాగాల నుంచి పాకిస్తాన్ తక్షణమే వైదొలగాలని భారత్ మరోసారి చెప్పింది.

**NSD**

**కేబినెట్ EPFO**

ఉద్యోగుల భవిష్యనిధి EPFO ప్రయోజనాల పరిధిలోకి మరింత మంది వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలవారీ వేతన పరిమితి పెంపు ను కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. ప్రస్తుతం 15 వేలుగా ఉన్న వేతన పరిమితిని 25 వేల రూపాయలకు పెంచాలన్న ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... తాజా నిర్ణయం వల్ల కొత్తగా 51 లక్షల మందికి పైగా ఉద్యోగులకు సామాజిక సంక్షేమ లబ్ధి చేకూరుతుందన్నారు. EPFO పథకానికి ప్రభుత్వం ఏటా 11 వేల 339 కోట్ల రూపాయలను వెచ్చిస్తుందన్నారు. విశ్వకర్మ జయంతి అయిన నేటి నుంచి సవరించిన సీలింగ్ నేటి నుంచి నుంచి అమలులోకి వస్తుందని మంత్రి తెలిపారు.

Byte ... అశ్విని వైష్ణవ్

NSD

**UAPA**

పాకిస్థాన్ కు చెందిన షెహజాద్ భట్టి నెట్ వర్క్ ను అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం UAPA కింద ఉగ్రవాద సంస్థగా గుర్తిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఆయుధాలు, మాదక ద్రవ్యాల రవాణా, యువతను ఉగ్రవాదం లోకి పురికొల్పడం వంటి అనేక అక్రమ చర్యలకు ఈ సంస్థ పాల్పడుతోందని తెలియజేసింది. ఇందుకు సంబంధించి కేంద్ర హోం శాఖ గెజిట్ ప్రకటనను విడుదల చేసింది. ఉగ్రవాదం పట్ల జీరో టాలరెన్స్ అవలంభించాలన్న ప్రధానమంత్రి నిర్ణయానికి అనుగుణంగా ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లు ప్రకటన తెలిపింది.

NSD

**JAGDALPUR NIA:**

2013 జిరామ్ వ్యాలీ మావోయిస్టు దాడి కేసుకు సంబంధించి 10 మంది నిందితులకు మరణ శిక్షను ఖరారు చేస్తు చత్తీస్ గడ్ జగ్దల్ పూర్ లోని నేషనల్ ఇన్వెస్ట్ గేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. తీర్పుకు వ్యతిరేకంగా హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు నిందితులకు 30 రోజుల గడువునిచ్చింది. చత్తీస్ గడ్, బస్తర్ జిల్లాలో 2013 మే 25న మావోయిస్టులు చేసిన దాడిలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు సహా 27 మంది చనిపోగా, 35 మంది గాయాల పాలయ్యారు.

**NSD**

**MEA MAKKA:**

సౌదీ అరేబియా మక్కాలో హౌతీ ఉగ్రవాదులు డ్రోణి దాడికి పాల్పడడం పట్ల భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ముస్లింలకు అత్యంత పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రమైన మక్కాలో ఇటువంటి ఘటన జరగడాన్ని, సౌదీ ప్రజల ప్రాణాలకు, వ్యవస్థలకు ముప్పు కలిగించే దాడులను భారత్ తీవ్రంగా పరిగణిస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి రణధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలు త్వరగా పునరుద్దరించబడాలని భారత్ ఆకాంక్షిస్తోందని ఆయన చెప్పారు.

NSD

**CRICKET - IND VS AFG**

ఢిల్లీ, అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఈ సాయంత్రం ఏడున్నరకు ప్రారంభమయ్యే మూడవ, తుది టీ20 మ్యాచ్ లో భారత్, ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది. ఇప్పటికే 2-0 తో భారత్ సిరీస్ ను కైవసం చేసుకుంది.

**NSD**

**ANANT NAG - PHALKE**

భారతీయ సినిమా రంగానికి అందించిన అద్వితీయ సేవలకు గుర్తింపుగా సీనియర్ నటుడు అనంత్ నాగ్ కి 2024 సంవత్సరం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును ప్రధానం చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గుజరాత్ కెవాడియాలో ఈనెల 22న

జరిగే 72వ జాతీయ ఫిలిం అవార్డుల వేడుకల్లో భాగంగా అనంత్ నాగ్ కు ఈ పురస్కారాన్ని ప్రధానం చేస్తారు. దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి ఎంపికైనందుకు అనంత్ నాగ్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. సహజమైన నటనకు , వైవిధ్యమైన పాత్రపోషణకు అనంత్ నాగ్ పేరొందారని , దశాబ్దాల భారతీయ చలనచిత్ర రంగంపై ఆయన బలమైన ముద్ర వేశారని , ప్రతిష్ఠాత్మక ఫాల్కేఅవార్డును పొందేందుకు సంపూర్ణ అర్హత కలవారని ప్రధానమంత్రి ప్రశంసలు తెలియజేశారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఆ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అనంత్ నాగ్ కూడా అభినందనలు తెలియజేస్తున్నారు.

**NSD**

**CBFC-NEW-MEMBERS**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ CBFC ను పునర్ వ్యవస్థీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూడేళ్ల పాటు కొనసాగే 18 సభ్యుల CBFC లో వినోద్ అనుపమ్, మనోజ్ జోషి, హన్సరాజ్ హన్స్, ప్రీతీ జింటా, సునీల్ శెట్టి, రూపాలీ గంగూలి, ప్రియదర్శన్, తదితరులు సేవలందిస్తారు. ఈ నిర్ణయం తక్షణమే అమలోకి వస్తుంది.

NSD

**వాతావరణం**

ఈరోజు బీహార్, పశ్చిమ బెంగాల్ లోని హిమాలయ ప్రాంతాలు, కేరళ, మాహే, తమిళనాడు, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

**TRIPTI::ANJALI MP-I 17.09.2026**

**PM-SEMICON INDIA**

Prime Minister Narendra Modi will inaugurate SEMICON India 2026 today morning at Yashobhoomi in New Delhi. Prime Minister will also address the gathering on the occasion. The three-day conference and exhibition, being held from today is being organised on the theme 'Silicon

to Systems: Building the Ecosystem'. It will bring together global and Indian companies, policymakers, investors, researchers, start-ups, academic institutions and students from across the semiconductor and electronics value chain. More from our correspondent ........

***The conference will focus on advancing collaboration, investment, innovation and talent development in India. Parallel sessions will cover advancements in the display industry, six Country Roundtables designed to facilitate collaboration and joint ventures, a forum on women's leadership, among other sessions. SEMICON India 2026 will adopt a comprehensive value-chain approach, showcasing the journey from semiconductor materials, equipment and chip design to fabrication, advanced packaging, electronics and systems. The new 'Sand to Silicon to Systems' Value Chain Experience will present this journey across the semiconductor ecosystem. It will feature more than 600 participating companies and is expected to attract around 50 thousand visitors, with representatives from 52 countries, more than 400 executives and over 150 speakers. The exhibition will feature six Country Pavilions representing Japan, South Korea, Malaysia, the Netherlands, Singapore and Sweden, along with 12 State booths, a Startup Pavilion, Innovation Showcase, Student Hackathon and Workforce Development Pavilion. ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.***

**<><>CB/ANUPAM/0448**

**JEETENDRA:SUSHMA NP-I 16.09.2026**

**LIBERATION DAY CELEBRATIONS (DETAILS FOR LANGUAGES)**

The September,17th, 1948 the historic day when the Hyderabad princely state merged with the Indian Union. Commemorating this historic event, the Central Government officially organizes Telangana Liberation Day every year on September 17th, tomorrow. The celebrations will be held at the Secunderabad Parade Grounds.

The Central Government has started Liberation day celebrations officially in 2022 under the name of Hyderabad Liberation Day. The Union Home Minister Amit Shah attended the first program held on September 17th of the same year as the chief guest. In the celebrations held in 2025, Union Defence Minister Rajnath Singh and Union Culture and Tourism Minister Gajendra Singh Shekhawat participated in the successive years.

This year too, the Parade Grounds is ready for the celebrations. Vice President C.P. Radhakrishnan will be attending as the chief guest for the main event to be held tomorrow. Also, Culture and Tourism Minister Gajendra Singh Shekhawat, Union Coal and Mines Minister G. Kishan Reddy, Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar along with several other dignitaries are participating.

**Mahesh Srinivasa/Hyderabad/MAIL/2222HRS**

**TRIPTI MP-I 17.09.2026**

**CABINET - EPFO**

The Union Cabinet has enhanced the wage ceiling for mandatory coverage under the Employees' Provident Fund Organisation (EPFO) from 15 thousand rupees to 25 thousand rupees per month. Addressing the media in New Delhi after the Cabinet meeting yesterday, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the decision is expected to bring more than 51 lakh additional employees within the ambit of mandatory EPFO coverage, significantly widening social security protection for workers. The annual Government outgo on this is estimated at about 11 thousand 339 crore rupees. Mr Vaishanw said that the revised wage ceiling will come into effect from Vishwakarma Jayanti today.

**(BYTE - Ashwini Vaishnaw)**

The Minister said, the EPFO wage ceiling remained unchanged throughout the decade from 2004 to 2014, before being substantially enhanced to 15 thousand rupees in September 2014. Mr Vaishnaw highlighted that the present decision carries forward this approach by further raising the ceiling to 25 thousand rupees to reflect the sustained wage growth, rising incomes and a continued expansion of formal employment over the intervening years. Our correspondent reports that the approval will expand access to provident fund savings, pension protection under the Employees' Pension Scheme.

**<><>CB/ANAND/DIPENDRA/0652**

**TRIPTI MP-I 17.09.2026**

**MORN. MEA PCBJC**

India has rejected the so-called Pakistan-China Boundary Joint Commission, saying Pakistan has no locus standi to enter into arrangements concerning Indian territory under its illegal and forcible occupation. Spokesperson of the Ministry of External Affairs Randhir

Jaiswal said this while responding to media queries yesterday. He said, the Ministry has seen reports in this regard and India's position is clear and consistent. He said there is no boundary between Pakistan. Mr Jaiswal said, New Delhi rejects the Pakistan-China Boundary Joint Commission which is without any legal basis. The spokesperson reiterated that the Union Territories of Jammu and Kashmir and Ladakh have been, are, and will always remain integral and inalienable parts of India. He said, India has never recognised the so-called 1963 China-Pakistan Boundary Agreement and has consistently maintained that it is illegal and invalid. The MEA spokesperson said, New Delhi resolutely oppose and reject any attempt to alter the status of the occupied territories or legitimise what it calls illegal occupation. New Delhi called upon Pakistan to immediately vacate areas under its illegal and forcible occupation instead of engaging in such theatrics.

**<<>> ANUPAM MISHRA/ 0520**
**SANJIO EP-I 16.09.2026**

**BJP-SEVA SANKALP**

BJP will run a month-long nationwide Seva Sankalp Abhiyaan from tomorrow to mark Prime Minister Narendra Modi's birthday, with a focus on highlighting his commitment to public service and encouraging people, particularly the youth, to undertake acts of service. The campaign will also mark 25 years of Mr Modi taking oath as the Chief Minister of Gujarat on October 7, 2001. The party will organize various activities under the campaign, keeping in focus the spirit of service associated with Prime Minister Modi's personality. Prime Minister's birthday tomorrow will be observed as Seva Diwas and blood donation camps will be organised across the country. An 'Ashirwad Ka Diya' programme will be held in the evening tomorrow, under which families, particularly beneficiaries of government schemes, will light lamps as a gesture of gratitude for Modi's 25 years in public service. As part of the campaign, BJP workers will reach more than 14 lakh Anganwadi centres across the country and organize programmes to honour Anganwadi workers for their contribution to the proper nutrition and upbringing of children. Activities such as cleanliness drives and tree plantation will be done with special emphasis on engaging the youth. A 15-day Seva Setu Abhiyan will be organised at the block level. Under this initiative, officials from departments related to various

government schemes will remain available with the required documents to help people who may have been left out of schemes.The initiative will provide such people an opportunity to access the benefits of various government schemes at the block level. As part of the 'Seva Sankalp Abhiyan', a major programme will be held on 7th October, when Modi will complete 25 years in public office. Seva Jyoti Kalash Yatra programmes will be organised in all district headquarters, with padayatras, motorcycle and cycle rallies.

The Seva Sankalp Abhiyan will be carried out across the nation, covering every administrative unit of the country, including every state and Union Territory.

**<><>ANUPAM/2024**

**TRIPTI::ANJALI MP-I 17.09.2026**

**CBFC NEW MEMBERS**

The Government of India has reconstituted the Central Board of Film Certification (CBFC) with immediate effect for a period of three years. Ministry of Information and Broadcasting said that the reconstituted CBFC comprises the 18 members including Vinod Anupam, Manoj Joshi, Hansraj Hans, Preity Zinta, Pankaj Tripathi, Ricky Kej, Suniel Shetty, Roopali Ganguly and Priyadarshan. The notification regarding the reconstitution of the Board was issued by the Ministry of Information and Broadcasting yesterday.

**<<<>>> CB/AKSHIT/0554**

**TRIPTI MP-II 17.09.2026**

**CRICKET - IND VS AFG**

In Men's Cricket, India will play the final match of the three match T20 International series against hosts Afghanistan at the Arun Jaitley Stadium in Delhi this evening. The match will begin at 7.30 PM Indian Standard Time. India has already secured the series with convincing wins in the first two matches, while Afghanistan has only managed brief moments of resistance. Abhishek Sharma set the pace in the opening win, and Sanju Samson's 22-ball 57 wrapped up the second. India's attack has been equally dominant, boosted by the return of Jasprit Bumrah and Arshdeep Singh alongside strong overs from Nitish Kumar Reddy.

**<<<>>> KAUMUDEE/CB/ 0601**

**SANJIO EP-I 16.09.2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department has forecast heavy rainfall over Bihar, Sub Himalayan West Bengal, Kerala, Mahe, Tamil Nadu and parts of North East India tomorrow. The Met Department predicted thunderstorms accompanied by lightning and gusty winds over Jammu-Kashmir, Haryana, Chandigarh, Punjab, Uttarakhand, Jharkhand, Chhattisgarh, Rajasthan and Gujarat tomorrow. Similar weather conditions are expected over Madhya Pradesh, Karnataka, Telangana, Puducherry, Andhra Pradesh, Karaikal, Lakshadweep and Andaman and Nicobar islands during the next two days.

For Delhi, the Weather Agency has forecast a partly cloudy sky tomorrow. IMD said that there is a possibility of very light rainfall at isolated places of the National Capital during morning to forenoon tomorrow. According to the Met Department, the maximum temperature in Delhi will be around 32 to 34 degrees Celsius while the minimum temperature will hover around 23 to 25 degrees Celsius tomorrow.

**<><>SAMARTH/PRIYA/1935**